# పేదల ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం



విశ్వంభరం, పెద్ద శంకరంపేట. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు బుధవారం ప్రజాశక్తిని పేట మండలంలోని ఇసుకపాయల తాండలో గిరిజనుని గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శంకరంపేట్ మండల పరిధిలోని ఇస్కపాయ తండాలో బుధవారం జరిగిన గృహ ప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తండాకు చెందిన దేవసోత్ కవిత-రవీందర్ నాయక్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదవాడి సొంతింటి కల సాకారం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తండా వాసులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జోరుగా మేడే సన్నాహాలు



విశ్వంభర, హైదరాబాదు : కార్మికుల హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచే మేడే సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో కార్మిక సంఘాలు సన్నాహాలు వేగవంతం చేశాయి. వివిధ సంఘాల కార్యాలయాల వద్ద జెండాలు, బ్యానర్లు సిద్ధం చేస్తూ కార్యకర్తలు నిమగ్నమయ్యారు. హైదరాబాదు ముషీరాబాదు ప్రాంతంలో సిఐటియు శ్రేణులు మేడే ఏర్పాట్లలో భాగంగా జెండాలను సిద్ధం చేస్తూ కనిపించారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యాచరణపై దృష్టి సారించారు. కార్మికుల ఐక్యతను చాటేలా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సభ్యులను సమీకరించే పనిలో సంఘాల ప్రతినిధులు నిమగ్నమయ్యారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



విశ్వంభర, సూర్యాపేట: కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలోని గాంధీ నగర్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షానికి కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షం వస్తే ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు కప్పి ఉంచాలని, అదేవిధంగా ధాన్యం కొన్న తర్వాత మిల్లులకు తీసుకువెళ్లే లారీలు, వాహనాలపై కూడా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. ఆనంతరం నవరత్న పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను ధాన్యం దిగుమతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రల నుండి మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రలలో టెంట్, మంచినీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమం లో ఆర్డిఓ వేణు మాధవ రావు, తహసీల్దార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ‘పది’లో మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు



విశ్వంభర, మహేశ్వరం : బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలి తాల్లో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థు లు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. మొత్తం 108 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు, కొర్ర అక్ష 549 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది, మొత్తం ఏడుగురు విద్యార్థులు 500లకు పైగా సాధించారు, భాషమోని శివాని 532, చెన్నం ఈనోశ్ 525, వద్య యశోద 507, ఇస్లావత్ గాయత్రి 507, పాలోజీ బిందు శ్రీ 507, కుమ్మరి దీక్షిత 506 మార్కులు సాధించారు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ గోపి, ఉపాధ్యాయులు అభినందించారు,

## కళలతోనే భవిష్యత్తు నిర్మాణం : పద్మజా రెడ్డి




విశ్వంభర, హైదరాబాదు :నృత్యం, సంగీతం వంటి కళలు విద్యార్థులకు ఉపాధితో పాటు మంచి భవిష్యత్తును అందిస్తాయని పద్మశ్రీ డాక్టర్ జి పద్మజా రెడ్డి తెలిపారు. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కళల్లో ఆసక్తి ఉన్న పిల్లలను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. నృత్యం ద్వారా సామాజిక చైతన్యం పెంపొందించవచ్చని తెలిపారు. తెలంగాణ బాలోత్సవం ప్రతినిధులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపు కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో నృత్య గురువులు, కళాకారులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

### చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ




విశ్వంభర,సూర్యాపేట: సూర్యాపేట జిల్లా ఆర్మడ్ డు పోలీస్ విభాగం నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా సైదులు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. సైదులు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, డిసిఆర్బి డిఎస్పీ రవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంథని పాఠశాల విద్యార్థుల హవా

విశ్వంభర,పెద్ద శంకరంపేట: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్ద శంకరంపేట మంథని పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి హవా కొనసాగించారు. మంథని పాఠశాలకు చెందిన దూదేకుల సోఫియా 584 మార్కులు. ఎం నిత్యశ్రీ 582 ... సిహెచ్ నిగమ శ్రీ 573.. బి సహస్ర 571.. కే శ్రీజ 571 మార్కులు సాధించి సత్తా చాటారు.. మంథని పాఠశాలలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగనాథ్ రావు తెలిపారు.. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



విశ్వంభర , వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ , అన్న కుమారుడి వివాహానికి హాజరైన నరసయ్యగూడ మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు , తుమ్మల శ్రీనివాస్ , పసుల ఎన్నయ్య , వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు ఆవుల సత్యనారాయణ , పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## శిక్షణ శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

### డీవైఎస్వో డాక్టర్ ఓలేటి జ్యోతి



విశ్వంభర, మహబూబాబాద్: వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు 2026 నిర్వాహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్వో డాక్టర్ ఓలేటి జ్యోతి బుధవారం నేడు ఒక ప్రక టనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధి కార సంస్థ (సాట్) ఆదేశాల ప్రకారం జిల్లా యువజన, క్రీడల కార్యాలయం మహబూబాబాద్ ఆధ్వ ర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ 7 వ రకు 14ఏళ్ల లోపు బాలబాలికలకు వేసవి క్రీడా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించబోయే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్) లకు గాను సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారు లు అయితే వారు సాధించిన ప్రగతికి సంబం, ధించిన ధ్రువపత్రాల కాపీలను దరఖాస్తుకు జత పరచాలన్నారు. ఒక్కరు ఏదేని ఒక్క క్రీడ కు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఉండి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే అధికారిక వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ యువజన క్రీడల కార్యాల యం ఎస్-16 నందు వ్యక్తిగతంగా మే 01 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు.మరిన్ని వివరాలకు 9440630681. ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి 2.5లక్షల రూపాయల ఎల్ఓసీ





విశ్వంభర,నిజామాబాద్: ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన అసపురం రజిత ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. అయితే ఆమె చికిత్స నిమిత్తం అయ్యే డబ్బులు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ ఓసీ కింద నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు పీవీఆర్ భవన్ ఆర్మూర్ పట్టణం లో వినయ్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంత్రి సీతక్క మరియు వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్ , పిప్రి నాయకులు జీవన్ రెడ్డి పెద్ద గంగారెడ్డి నర్సారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా టాపర్‌గా ప్రణతి రెడ్డి


విశ్వంభర,పెద్ద శంకరంపేట: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జమ్మికుంట గ్రామానికి చెందిన సాయి ప్రణతి రెడ్డి 587 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచారు.. పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి ప్రణతి విద్యార్థి జిల్లాలో టాపర్ గా నిలిచారు. మల్లే శ్రావణి 568 మార్కులు.. జి నిఖిల్ ?51.బోనాల జస్వంత్ 550 మార్కులు సాధించారు.. జిల్లా టాపర్ గా నిలిచిన విద్యార్థులకు.. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్ భూమేశ్వర్ గౌడ్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## పేట మండలంలో వంద శాతం ఉత్తీర్ణత



విశ్వంభర,పెద్దశంకరంపేట: పెద్ద శంకరంపేట మండలంలో పదవ తరగతిలో విద్యార్థులు . 95.78 ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శేఖర్ తెలిపారు మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు అని పేర్కొన్నారు పెద్ద శంకరంపేట మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కలిపి మొత్తం 95.78% ఉత్తీర్ణత సాధించినట్లు పేట మండల విద్యాధికారి వి శేఖర్ బుధవారం తెలిపారు. పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని మోడల్ స్కూల్.. కస్తూర్బా గాంధీ విద్యాలయం. మూసాపేట్ ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 93%. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 90%. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 96%. చిలపల్లి ఉన్నత పాఠశాలలో 82% ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన గురించారు. మోడల్ పాఠశాలలో అత్యధికంగా సాయి చరణ్ 571 మార్కులు . తనూజ 566 మార్కులు సాధించినట్లు ఆయన వివరించారు. కాగా పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య పాఠశాల లో సిద్ధ ప్రణతి 587 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. మంథని పాఠశాల కు చెందిన దూదేకుల సోఫి యా 584 మడిపడిగా నిత్యశ్రీ 582. చందుపట్ల నిగమ శ్రీ 573. బి సహస్ర 571. కే శ్రీజ 571 మార్కులు సాధించారు. మండలం లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉత్తీర్ణులందరికీ శుభాకాంక్షలు



విశ్వంభర, రామన్నపేట:యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల వ్యాప్తంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ రామన్నపేట మండలం, పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి అనేది జీవితంలో తొలి పరీక్ష అని, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టిన ప్రతి విద్యార్థికి వారి కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ మనస్ఫూర్తిగా పల్లివాడ గ్రామ సర్పంచ్ గా శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

### పదిలో మెరిసిన ఆణిముత్యాలు

విశ్వంభర ఘట్కేసర్ ఏప్రిల్ 29 బుధవారం పదో తరగతి పరీక్ష ఫలితాలలో మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ కు చెందిన చిక్క యామిని 576 మార్కులతో మొదటి టాపర్గా 2 టాపర్ గా వి భాను ప్రకాష్ 561 మార్కులు త్రీ టాపర్ గా వరుణ్ తేజ్ 524 నిలిచారు ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గర్ల్స్ హైస్కూల్ చెందిన సిహెచ్ ప్రణతి 529 కే పద్మశ్రీ 523 ఎదులాబాద్ బాయ్స్ హై స్కూల్ చెందిన జి గోవర్ధన కుమార్ 540 పి చాణిక్య 491 మార్కులతో విద్యార్థులు నిలవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల పాటు ఉపాధ్యాయులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి సేవలు



విశ్వంభర, గోల్నాక : ఎండాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి సూచించారు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ సహకారంతో జనహిత సేవా ట్రస్ట్, ఎస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గోల్నాక తులసీరాంనగర్ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుల సూచనలు పాటించి పూర్తి మందులు వాడాలని, అవసరం లేకుండా పెయిన్‌కిల్లర్ మాత్రలు వినియోగించవద్దని పేర్కొన్నారు. శిబిరంలో జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ వైద్యులు 250 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఐరన్ మాత్రలు ఇచ్చారు. ఫిజియోథెరపీ వ్యాయామాలను కూడా చూపించారు.కార్యక్రమంలో అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డీఐ హాఫీజుద్దీన్, ఎస్ఐ సంధ్య, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## మిల్టన్ ఫ్లాస్క్, కూలింగ్ గాగుల్స్ పంపిణీ

### ఎండల్లో ట్రాఫిక్ సిబ్బందికి ఊరట .. కూలింగ్ సిస్టమ్ ఏర్పాటు




విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ ఎండాకాలం ట్రాఫిక్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ సిబ్బందికి శ్రేయస్సు దృష్ట్యా ట్రాఫిక్ పోస్ట్‌లో వాటర్ మిస్ట్ స్ప్రింక్లర్స్ ఆధారిత కూలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సిస్టమ్ ద్వారా నీటి మిస్ట్ రూపంలో చల్లదనం కలిగించడంతో, మండుతున్న ఎండల్లో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి తక్షణ ఉపశమనం కలుగుతుంది. అలాగే ట్రాఫిక్ సిబ్బందికి మిల్టన్ వాటర్ ఫ్లాస్క్ మరియు కూలింగ్ గాగుల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం తీవ్ర ఎండల్లోనూ అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం కాపాడటం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ సిబ్బందిలో ఉత్సాహం పెంపొందడంతో పాటు, విధుల పట్ల మరింత నిబద్ధత పెరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది రాంచంద్రు, భాస్కర్, పాపాలల్ వెంకన్న, రామకృష్ణ, మోహన్,పాల్గొన్నారు.

## పట్లూర్ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల ఘనత

### 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత



విశ్వంభర:మర్పల్లి మండలంలోని పట్లూర్ ప్రభుత్వ బాలుర వసతి గృహం పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ విద్యాసంవత్సరంలో హాస్టల్ నుంచి పరీక్షలకు హాజరైన 15 మంది విద్యార్థులు శాతం వందకు వంద ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ సందర్భంగా హాస్టల్ సంక్షేమ అధికారి జి. తుల్జారాం గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయంలో పలు ముఖ్య అంశాలు కీలక పాత్ర పోషించాయని ఆయన తెలిపారు.విద్యార్థులకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి అదనపు తరగతులు నిర్వహించడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని చెప్పారు. అలాగే హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు వెల్లడించారు.ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి ప్రభుత్వ పాఠశాల లో చదివిన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావడం గర్వకారణమని ఆయనకొనియాడారు.